చీఫ్ ఎడిటర్: బత్తుల గణేష్

# తెలుగు సంచలనం

ప్రతి అక్షరం – ప్రజల పక్షం

జాతీయ వార్త పత్రిక

www.sanchalanamnews.in epaper.sanchalanamnews.in

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 51 | పేజీలు : 4 | గురువారం 30 జూలై 2026 | వెల : 3/-

Circulated by Hyderabad, Nalgonda, Khammam, Mahaboobnagar, Rangareddy, Medhak, Karimnagar, Adhilabad, Nizamabad, Warangal, Vijayawada, Tirupathi



# పలు జిల్లాలో భారీ వర్షం



- మేడారం దర్శనానికి వచ్చిన కారుడ్రైవర్ గల్లంతు
- మంచిర్యాల జిల్లాలో గోడ కూలి నలుగురికి గాయాలు..వాగు దాటుతూ ఆదివాసీ మహిళ మృతి

**మంచిర్యాల/ములుగు/ఖానాపూర్**

తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ములుగు జిల్లాలో భారీ వర్షం కారణంగా పలు వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో పలు ఏజెన్సీ గ్రామాలకు బాహ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. వాజేడు మండల పరిధిలోని ఇసుక వాగు డైవర్షన్ రహదారిపై ప్రవహిస్తుండటంతో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు వాగు ఆవతలి వైపున ఉన్న 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పేరూరు వద్ద గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 10 మీటర్లకు చేరుకుంది. ? మేడారం సమ్మక్క, సారలమ్మల దర్శనానికి వచ్చిన హైదరాబాద్ ఘట్‌కేసర్‌కు చెందిన కారు డ్రైవర్ తిమ్మయ్య జంపన్నవాగులో వరద ఉధృతికి గల్లంతయ్యాడు. వెంకటాపురం(కె) మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టులోకి సామర్థ్యానికి మించి వరద చేరడంతో నాలుగు గేట్లను ఎత్తి దిగువకు - మిగతా3లో



## 2028 నాటికి ఈవీ ఎయిర్ అంబులెన్స్, ట్యాక్సీలు

- రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్!
- నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్
- హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చు
- హెలిప్యాడ్‌తో పనిలేకుండా ఇళ్ల పైకప్పుల పైనే ల్యాండింగ్?

## ‘సర్’కు సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

- 3లోగా ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ 100% పూర్తిచేయాలి
- పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి
- నిర్లక్ష్యం వహిస్తే బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై కఠిన చర్యలు
- ఏఎస్డీ జాబితా తయారీలో బీఎల్‌ఏల సంతకాలు తప్పనిసరి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి స్పష్టీకరణ




**హైదరాబాద్**

ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు మాత్రమేనని, సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ సుదర్శన్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం ఎస్ఐఆర్ ప్రక్రి య పురోగతి, డిజిటలైజేషన్‌పై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడు తూ.. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు ఐదు రోజులు గడువు మాత్రమే ఉన్నందున, ఆగస్టు 3లోగా డిజిటలైజేషన్ ప్రక్రియ 100% పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 76% డిజిటలైజేషన్, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 90% వరకు పూర్తయిందని, ఖానాపూర్, బాలొండ, - మిగతా3లో



### యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

- విపక్షాల నినాదాల మధ్య ఆమోదం
- మూజువాణి ఓటుతో యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం
- బిల్లును జేపీసీకి పంపాలని డిమాండ్ చేసిన కొందరు ఎంపీలు
- ఎంపీలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా

## రియల్టర్ల ఆగడాలకు చెక్!




- మార్ట్‌గేజ్ ధ్రువీకరణకు కొత్త పాలసీ సిద్ధం!
- మౌలిక వసతులు పూర్తికాకున్నా తప్పుడు సర్టిఫికెట్లతో మార్ట్‌గేజ్ ఆస్తులు వెనక్కు
- పట్టణ ప్రణాళిక అధికారులు బిల్డింగ్‌ను తనిఖీ చేసి ఓసీ జారీ
- మార్ట్‌గేజ్ ధ్రువీకరణకు యూఎల్‌బీల బాధ్యత

**హైదరాబాద్**

హైదరాబాద్‌లో నగర జనాభా పెరుగుతున్నందున కుప్పలు కుప్పలుగా అపార్ట్‌మెంట్‌లు పుట్టుకొస్తునే ఉన్నాయి. ఇలా కట్టిందే ఆలస్యం అలా కొనుగోలు అవుతున్నాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది పలు మోసాలకు పాల్పడుతున్నారు. భవనంలో మౌలిక వసతులు పూర్తికాకున్నా తప్పుడు సర్టిఫికెట్లతో పురపాలక సిబ్బంది సాయంతో మార్ట్‌గేజ్ ఆస్తులను విడిపించుకుని వాటిని ఇతరులకు విక్రయిస్తున్నారు. ఇటీవల ఓ బిల్డర్ హైదరాబాద్‌లో ఈ తరహా మోసానికి పాల్పడ్డాడు. ఇకపై ఇలాంటి ఉల్లంఘనలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించడం కుదరదని తెలిపింది. ఇలాంటి మోసాలు ఎక్కువగా పుర, నగర పాలికల్లో ఉండే దిగువ స్థాయి అధికారులు, కొందరు బిల్డర్లు కుమ్మక్కై చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దాంతో మార్ట్?గేజ్? విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు పలు సంస్కరణలు తీసుకుని వచ్చింది. ఈ విధానాన్ని మొదట హైదరాబాద్?లోని మహానగర పరిధిలో చేయనున్నట్లు తెలుస్తోంది. దీన్ని ఒకటి, - మిగతా3లో



### విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-

- వారికి క్షమాపణ చెప్పను: రాహుల్ గాంధీ
- సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు
- విద్యార్థులపై దాడికి అమిత్‌షాయే బాధ్యుడు
- రాహుల్‌గాంధీ ఆరోపణలు

## తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్

- 7,437 ఉద్యోగాలకు నోటిఫికేషన్
- తెలంగాణలో పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా ఖాళీల భర్తీ
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, తేదీలు త్వరలో ప్రకటన
- దరఖాస్తుకు ముందే వైద్య పరీక్షలు చేయించుకోవాలని అభ్యర్థులకు సూచన



# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్



యాంటీ పేపర్ లీక్ చట్ట సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ‘వుయ్ వాంట్ జస్టిస్’ అనే విపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లును జేపీసీకి పంపాలని కొందరు ఎంపీలు డిమాండ్ చేసినా, వారు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను గురువారానికి వాయిదా వేశారు. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది.

**రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాషను వాడారు: జితేంద్రసింగ్**

అంతకుముందు పీఎంవో సహాయమంత్రి జితేంద్రసింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు. చర్చ సందర్భంగా విపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయన్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపణలకు ఆధారమే లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జితేంద్రసింగ్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు చూస్తే సభా సంప్రదాయాలపై ఆయనకు అవగాహన లేదని రుజువవుతోందన్నారు. రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాష వాడారని దుయ్యబట్టారు.

“ప్రతిపక్షాలను చూస్తుంటే ఈ దృశ్యం చాలా నిరాశ కలిగించేలా ఉంది. ఇంతటి ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని మోదీ చిత్తశుద్ధితో, ఎంతో సున్నితత్వంతో ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చినప్పుడు సీరియస్‌గా చర్చించి, సలహాలు ఇవ్వడానికి బదులు రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్ష నేత ప్రవర్తన చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. రాహుల్ గాంధీ అప్రజాస్వామిక భాష వాడారు. ఆయన వాడిన పదాలు సభా సంప్రదాయాలకు విరుద్ధమైనవి. అంతేకాదు అది ఎంతటి అన్‌పార్లమెంటరీ పదమంటే ఆ పదాన్ని నేను నా నోటితో ఉచ్చరించలేను. ఒకవేళ ఏ వ్యక్తైనా లేదా గౌరవసభ్యుడైనా తనను తాను ‘ఇడియట్’ అనుకున్నప్పటికీ, ఆ పదాన్ని ఇక్కడ వాడకూడదు. సభ వెలుపల వెళ్లి అనవచ్చు కానీ, సభలో అనటానికి వీల్లేదు. ప్రతిపక్ష నేతకు ఇలాంటి పార్లమెంటరీ నిబంధనల గురించి అవగాహన లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది.”

**కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు- మేజిస్ట్రేట్ ఇస్తారు: జితేంద్రసింగ్**

కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను జితేంద్ర సింగ్? ఖండించారు. “కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు మేజిస్ట్రేట్ ఇస్తారు. అసలు కాల్పులు జరగనే లేదు. బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు జరగకపోతే ఆదేశాలు ఇచ్చారనే మాటకు అర్థం లేదు. హోంమంత్రి విదేశాలకు వెళ్లారని ఆరోపణలు చేస్తున్నారు. హోంమంత్రి విదేశాలకు వెళ్లినట్లు మాకెలాంటి సమాచారం లేదు. అవాస్తవాలు చెప్పి సభ నుంచి వెళ్లడం బాధ్యతాయుతం కాదు. ప్రధాని నివాసం ముందు బైఠాయించి నిరసన తెలపడం సమంజసం కాదు. ప్రధాని నివాసం ముందు నిరసన సముచితం కాదని చెప్పినా పట్టించుకోలేదు. 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అన్నిసార్లు పేపర్ లీక్ అయ్యాయనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. 150 సార్లు పేపర్ లీక్ వల్ల 750 కోట్ల విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. దేశ జనాభాను ప్రపంచ జనాభాతో పోల్చి ప్రియాంక చెప్పారు. ఎన్‌డీఏ హయాంలో 30 శాతం మేర ఉన్నత విద్యాలయాలు పెరిగాయి. ఎన్‌డీఏ హయాంలో 763 యూనివర్సిటీల నుంచి 1293కి పెంచాం.” అని జితేంద్ర సింగ్ అన్నారు.

**గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష**

పబ్లిక్ ఎగ్జామ్స్ సవరణ బిల్లు-2026ను ఇంతకుముందు కేంద్రం ప్రతిపాదించింది. పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించింది. జరిమానాను 10 లక్షల నుంచి 50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేసింది. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను కోటి నుంచి 5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చింది. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదన చేసింది. నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, 5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను కోటి నుంచి 10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది.

## ‘ఎన్నిసార్లు చెప్పాలి’

# జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ భారత్‌లో అంతర్భాగమే




జమ్మూకశ్మీర్‌పై పదే పదే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నవారికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఈఓ) బుధవారం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఓ ప్రముఖ అమెరికన్ టీవీ షోలోని ఒక క్యారెక్టర్ వైరల్ మీమ్‌ను షేర్ చేస్తూ, “నేను మీకు ఇది ఎన్ని సార్లు వివరించాలి” అనే క్యాప్షన్‌ను జతచేసింది. ఈ విధంగా మొత్తం జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగాలే అని మరోసారి స్పష్టం చేసింది. భారత విదేశాంగ శాఖ తన ఇన్?స్టా పోస్టులో “జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్? కేంద్రపాలిత ప్రాంతాలపై పదేపదే అబద్ధాలు చెబుతూ, తప్పుడు ప్రచారాలు చేస్తే, మా స్పందన ఇలానే ఉంటుంది” అని తేల్చిచెప్పింది.

“ప్రస్తుతం పాకిస్థాన్? అక్రమణలో ఉన్న ప్రాంతాలతో సహా భారత్?లో ఉన్న జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్?లు భారతదేశంలో విభాజ్య అంతర్భాగాలు. ప్రస్తుతం పీవోకేలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియ, పాకిస్థాన్ తన అక్రమ ఆక్రమణను కప్పిపుచ్చుకోవడానికి, ఆ ప్రాంతంలో జరుగుతున్న ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘనలను కప్పిపుచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఇస్లామాబాద్ దశాబ్దాలుగా చేస్తున్న వ్యవస్థాగత ఆర్థిక దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు ప్రత్యక్ష పర్యవసానమే పీవోకేలో జరుగుతున్న భారీ నిరసనలు.”

**ఫ్యాక్ట్ చెక్?**


భారత విదేశాంగ శాఖ తన ఎక్స్? ఖాతాలో ఇదే సందేశాన్ని షేర్ చేస్తూ, ఒక నెటిజన్ చేసిన తప్పుడు వాదనలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే? ఓ నెటిజన్? తన పోస్టులో జమ్మూకశ్మీర్ గురించి తప్పుడు వాదనలు చేశాడు. “జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్ భారత్?లో అంతర్భాగాలు కావు. ఐరాస తీర్మానాల ప్రకారం, ఆ మొత్తం ప్రాంతం వివాదాస్ప భూభాగం. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ, భారత్? 2019లో ఆ ప్రాంతాన్ని అక్రమంగా విలీనం చేసుకుంది. అలాకాకుండా పాక్ అధీనంలోని జమ్మూకశ్మీర్?కు? పాక్షిక స్వయంప్రతిపత్తిని కలిగి ఉంది. కశ్మీరీలకు స్వయం నిర్ణయాధికారాన్ని నిరాకరిస్తూ, ఏజేకే ఎన్నికలను నామమాత్రపు ఎలక్షన్స్? అనడం పూర్తిగా కపటత్వం. కేవలం నియంత్రణ రేఖ (ఎల్?వోసీ)కి భారత్ వైపు ఉన్న ప్రాంతంలోనే బలవంతపు ఆక్రమణ ఉంది” అని అన్నాడు.

ఈ వాదనలను భారత విదేశాంగ శాఖ పూర్తిగా తిరస్కరించింది. పాకిస్థాన్? ఆక్రమణలో ఉన్న భూభాగాలన్నీ భారత్?తో విడదీయరాని భాగాలను స్పష్టం చేసింది. ప్రస్తుతం పీఓకేలో పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు కేవలం కంటితుడుపు చర్యలేనని పేర్కొంది. పీఓజేకేలోని రావల్?కోట్?, మిర్పూర్? ప్రాంతాల్లో ప్రాథమిక హక్కుల కోసం జరుగుతున్న నిరసనలపై పాకిస్థాన్ భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో గత రెండు రోజుల్లో పలువురు మరణించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎంఈఏ ఈ విధంగా ఘాటుగా స్పందించింది.

**పీఓకేలో నిరసనలు**

మానవ హక్కులను నిరాకరించడానికి వ్యతిరేకంగా పీఓకే ప్రజలు గత 52 రోజులుగా నిరసనలు చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, నిరసనకారులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఇతర డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జీఏఏసీ), అధికారుల మధ్య సోమవారం జరిగిన చర్చలు విఫలం కావడంతో, వేలాది మంది ప్రజలు ముజఫరాబాద్? వైపు మార్చ్?కు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రావల్?కోట్?లో పాక్ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పులను ఖండించారు. రావల్?కోట్?లో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో సుమారు 14 మంది మరణించగా, చాలా మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. దీనితో జూన్? 5 నుంచి జులై 28 మధ్య మరణించిన నిరసనకారుల సంఖ్య 67కు చేరిందని జేఏఏసీ చెప్పింది. మరణించిన వారిని ‘అమరవీరులు’గా పేర్కొంటూ, తమ ఉద్యామాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేసింది. మరోవైపు పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రజా సంకల్పాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పీఓజేకే నాయకులు ఆరోపిస్తున్నారు. అరెస్టులు, బెదిరింపులు, భారీ భద్రతా మోహరింపుల ద్వారా అధికారులు ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. మరోవైపు రావల్?కోట్?లో నిరసనకారులపై పాక్ భద్రతా దళాలు జరిపిన మారణకాండపై తక్షణమే, స్వతంత్ర, పారదర్శక విచారణకు ఆదేశించాలని అమ్నెస్టీ ఇంటర్నేషనల్? పాకిస్థాన్? అధికారులను కోరింది.

# విద్యార్థులపై వేధింపులు ఆగకపోతే మళ్లీ ఉద్యమం




నీట్ యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై నిరసనలు తెలిపిన విద్యార్థులపై ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు వెంటనే నిలిపివేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) డిమాండ్ చేసింది. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే త్వరలోనే మరోసారి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిసామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చరించారు. ఢిల్లీ విమానాశ్రయం వద్ద బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తమ భవిష్యత్తు, హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్, పెలెట్ గన్స్ వంటి చర్యలు తీసుకోవడం తీవ్రంగా ఖండించారు. జులై 20న జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థులపై బలప్రయోగం జరిగిందని అభిజీత్ దీప్కే ఆరోపించారు. వారిని ఉగ్రవాదుల మాదిరిగా పెల్లెట్ గన్స్?తో లక్ష్యంగా చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం ఇలాంటివి చేయకూడదని, విద్యార్థులు తమ భవిష్యత్, హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. వారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం తగదని తెలిపారు. ఇలాగే వేధించడం కొనసాగిస్తే మళ్లీ ప్రజల్లోకి వెళ్లి ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. మరోసారి ఆందోళన చేపడతారా? అనే ప్రశ్నకు స్పందించిన దిప్కే, ప్రభుత్వం తన తీరును మార్చుకోకపోతే తప్పకుండా మరో ఉద్యమం ఉంటుందని చెప్పారు. అది త్వరలోనే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జెన్-జెడ్ యువతపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై దిప్కే స్పందించారు. ఆమె వ్యాఖ్య లను ఎవరు సీరియస్‌గా తీసుకుంటారని కొట్టిపారేశారు. మరోవైపు జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన సీజేపీ నిరసనలు, చలో సంసద్ సందర్భంగా రాళ్లతో నిండిన ట్రక్కు కనిపించడంపై ఢిల్లీ పోలీసులు క్లారిటీ ఇచ్చారు. సోషల్? మీడియాలో వైరల్ అవుతున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఆ లారీకి నిరసన కార్యక్రమాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని అన్నారు. వాటికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాలు ప్రకారం, వివాదాస్పదంగా మారిన ట్రక్కును జులై 16న జరిగిన ఓ రోడ్డు ప్రమాదం కేసులో స్వాధీనం చేసుకున్నారు. ఈఈసీఓ వ్యాన్?ను ట్రక్కు ఢీకొనడం వల్ల ఆరుగురు గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్?లో ఎఫ్?ఐఆర్? నంబర్ 65/2026 నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా ట్రక్కును పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న ట్రక్కును చట్టపరమైన ప్రక్రియలో భాగంగా, భద్రత దృష్ట్యా మొదట సంసద్ మార్గ్ పోలీస్ స్టేషన్ సమీపంలో నిలిపినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తగినంత స్థలం లేకపోవడం వల్ల తాత్కాలికంగా బయట పార్క్ చేసినట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-



విద్యార్థులపై జరిగిన పోలీసు దాడికి సంబంధించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయటంతోపాటు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని ప్రధాని మోదీని కోరారు. ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన రాహుల్‌గాంధీ, సభలో మంత్రులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా, ప్రతిపక్ష నేతనైన తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. విద్యార్థులపై కాల్పులు జరిపిన వారంతా నేరుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే పనిచేస్తారని రాహుల్ ఆరోపించారు. అయితే, దెబ్బలు తిన్న ప్రతి ఒక్క విద్యార్థికి న్యాయం జరిగేలా కచ్చితంగా చూస్తామని పేర్కొన్నారు. విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపిన వారికి కచ్చితంగా శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులపై జరిగిన దాడులకు సంబంధించి తమ దగ్గర ఫోటోలు, వీడియోలన్నింటినీ సేకరించామన్నారు. మరోవైపు, లోక్‌సభలో తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. అయితే బీజేపీ, ఆర్?ఎస్?ఎస్ లేదా మరెవరికీ తాను ఎప్పటికీ క్షమాపణలు చెప్పబోనని రాహుల్ తేల్చిచెప్పారు. సభలో మంత్రులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ ఓంబిర్లా, ప్రతిపక్ష నేతనైన తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారని రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

“జులై 25న కొన్ని ప్రశ్నలు సంధిస్తూ హోంమంత్రి అమిత్‌షాకు నేను లేఖ రాశా. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడకపోతే ఎవరు ఆ పని చేశారని అడిగా. విద్యార్థులపై దాడికి అమిత్‌షా బాధ్యులని నేను చెప్పా. దేశానికి ఉపయుక్తమైన అంశాలపై మాట్లాడడం విపక్ష నేతగా నా హక్కు. అయితే, ఈ అంశంపై కేంద్రాన్ని ప్రశ్నిస్తే ఢిల్లీ వీధుల్లో విద్యార్థులపై దారుణంగా దాడి చేశారు. పెల్లెట్ గన్ తగిలి ఒక యువకుడి కన్ను కోల్పోవాల్సి వచ్చింది. పెల్లెట్ గన్ తగిలి గాయమైనట్లు ఎయిమ్స్ మెడికల్ సర్టిఫికెట్ చూశా. అత్యంత దారుణంగా ముళ్ల లాఠీలతో మహిళలు, మైనర్లపై దాడులు చేశారు.”

**‘ఫేషియల్ రికగ్నిషన్, బజరంగ్ దళ్ దాడులకు పాల్పడుతున్నారు’**

మరోవైపు, శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై దాడులు చేయడం తనకు తీవ్ర ఆందోళన కలిగించిందని రాహుల్? పేర్కొన్నారు. హోం మంత్రి, ఆయన భావజాలం కలిగిన వారు తెరవెనుక ఉండి ఈ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. “వారు ‘ఫేషియల్ రికగ్నిషన్’ (ముఖ గుర్తింపు) సాంకేతికతను వాడుతున్నారు, విద్యార్థులను బెదిరిస్తున్నారు. అంతేకాకుండా బజరంగ్ దళ్‌ను వారిపై ఉసిగొల్పి దాడులు చేయిస్తున్నారు. అందుకే నేను ఈ రోజు ఇక్కడ నిలబడి మాట్లాడుతున్నాను. ఈ విషయంపై అందరి దృష్టిని ఆకర్షించాలనుకుంటున్నా. ప్రభుత్వం ఇలాంటి పనులు చేస్తోందన్న విషయం ప్రతి విద్యార్థికీ, వారి తల్లిదండ్రులకూ తెలియాలని నేను కోరుకుంటున్నా. వీరు మన పిల్లలు, మన భవిష్యత్తు. వారిపై దాడి చేయడం, బెదిరించడం, కొట్టడం లేదా కనీసం వారిని తాకడం కూడా ప్రభుత్వానికి తగదు. విద్యార్థులు ఎలాంటి నేరమూ చేయలేదు. ఒకవేళ వారు ఏదైనా నేరం చేసి ఉంటే, వారు నేరం చేశారని, వారికి శిక్ష పడాలని చెప్పే మొదటి వ్యక్తిని నేనే అయ్యేవాడిని. కానీ ఈ యువతీయువకులు ఏ తప్పూ చేయలేదు” అని రాహుల్? గాంధీ పేర్కన్నారు.

**‘నా మైక్‌ను మాత్రమే ఆపగలరు’**

అంతకుముందు కూడా, పేపర్ లీక్ నిరోధక చట్ట సవరణ బిల్లుపై లోక్‌సభలో తాను మాట్లాడకుండా బీజేపీ అడ్డుకుందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. తన ప్రసంగంలో ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దమనకాండను ప్రస్తావించినట్లు చెప్పారు. అందుకు హోంమంత్రి అమిత్ షానే బాధ్యుడని పేర్కొన్నట్లు రాహుల్ చెప్పారు. అధికార పక్ష సభ్యులు తన మైక్‌ను మాత్రమే ఆపగలరు కానీ విద్యార్థుల ప్రతిధ్వనిని ఆపలేరంటూ ఎక్స్ పోస్టులో రాహుల్ పేర్కొన్నారు.

## 2028 నాటికి ఈవీ ఎయిర్ అంబులెన్స్, ట్యాక్సీలు

**రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్!**

**నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్**

**హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చు- హెలిప్యాడ్‌తో పనిలేకుండా ఇళ్ల పైకప్పుల పైనే ల్యాండింగ్?**

ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయి ఆస్పత్రికి చేరడం ఆలస్యమై ప్రాణాలు పోయే పరిస్థితులకు త్వరలోనే చెక్ పడబోతోంది. నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్ సిద్ధమవుతోంది. హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చుతో, హెలిప్యాడ్‌తో పనిలేకుండా నేరుగా ఇళ్ల పైకప్పుల పైనే ఈ ‘గాలి మోటారు’ ల్యాండ్ కాగలదు. 2028 నాటికి రానున్న ఈ విద్యుత్ విహంగం కథేంటో ఇప్పుడు చూద్దాం. చెన్నై వంటి మహానగరాల్లో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీ వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు కూడా గమ్యస్థానాలకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యకు పరిష్కారంగా గాల్లో ప్రయాణించే విద్యుత్ ఎయిర్ అంబులెన్స్‌ను చెన్నై ఐఐటీ ప్రోత్సాహంతో రూపుదిద్దుకున్న ‘ది ఇ ప్లేన్ కంపెనీ’ స్టార్టప్ నిపుణులు రూపకల్పన చేశారు. ఐఐటీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ సత్యా చక్రవర్తి నేతృత్వంలో రూపొందుతున్న ఈ విద్యుత్ విమానానికి సంబంధించి, ఇప్పటికే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి అనుమతులు లభించాయి.

**ఎయిర్ అంబులెన్స్‌ల సేవలు**

భారత్‌లోని పలు నగరాల్లో ఇప్పటికే ఎయిర్ అంబులెన్స్‌ల సేవలు ఉన్నాయి. అయితే అవన్నీ హెలికాప్టర్లు లేదా చిన్న సైజు విమానాలు. కానీ ది ఇ-ప్లేన్ కంపెనీ తయారు చేస్తోంది విద్యుత్ విహంగం కావడం గమనార్హం. హెలికాప్టర్‌ను అంబులెన్స్‌గా వాడితే లక్షల్లో ఖర్చు అవుతుంది. ఇది విద్యుత్‌తో నడవడం వల్ల ఛార్జీలు, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ. హెలిప్యాడ్, ఎయిర్‌స్ట్రిప్‌తో పనిలేదు. ఉన్న చోటు నుంచే నిలువుగా పైకి లేవడం, కిందకు దిగడం దీని ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 100 కిలోమీటర్ల దూరం వెళ్లే ఈ విహంగంలో 750 కిలోల లిథియం-అయోడిన్ బ్యాటరీ ఉంటుంది. పైలట్‌తో పాటు రోగి, నర్స్ వెళ్లేలా డిజైన్ చేశారు. అలాగే ఒక పైలట్, ఇద్దరు ప్రయాణికులు వెళ్లేలా ఎయిర్ టాక్సీని సిద్ధం చేస్తున్నారు. భవనాల పైకప్పులపై కేవలం 5వేల చదరపు అడుగుల స్థలం ఉంటే ఇవి సులభంగా ల్యాండ్ కాగలవు. ప్రస్తుతం ఐఐటీ తయ్యూర్ క్యాంపస్‌లో ప్రయోగ పరీక్షలు జరుపుకొంటున్న ఈ గాలి మోటరు, అన్ని అనుమతులు పూర్తయి 2028 నాటికి అందుబాటులోకి రానుంది. “ప్రస్తుతం మేం ఎయిర్ టాక్సీ నమూనాను రూపొందిస్తున్నాం. దాని భాగాలను సమీకరిస్తున్నాం. సివిల్ ఏవియేషన్ అథారిటీ నియంత్రణ నిబంధనలను మేరకు ఇందులో ఎగిరే ఎత్తు, శిక్షణ, భద్రతా విధానాలు, ల్యాండింగ్ ప్యాడ్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పాటిస్తున్నాం. ఈ ఎయిర్ టాక్సీని రిమోట్‌గా ఆపరేట్ చేస్తారు. అయితే, ప్రస్తుతం మేం ఎయిర్ టాక్సీ, ఎయిర్ అంబులెన్స్ రెండింటినీ అభివృద్ధి చేస్తున్నాం. అయితే, తొలుత ఎయిర్ అంబులెన్స్‌ను అభివృద్ధి చేస్తాం. దీనిలో ఒక పైలట్, రోగి, శిక్షణ పొందిన నర్సుతో సహా ముగ్గురిని తీసుకువెళ్లేలా రూపొందిస్తాం. ఇక, ఎయిర్? టాక్సీ విషయానికొస్తే, అందులో ఒక పైలట్, ఇద్దరు ప్రయాణికులు వెళ్లేలా రూపొందిస్తున్నాం. ఒక సంవత్సరంలోగా, ఎయిర్ అంబులెన్స్, ఎయిర్ టాక్సీ డిజైన్‌ను పూర్తి చేసి, దానిని భారత పౌర విమానయాన సంస్థ (సివిల్ ఏవియేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా) ద్వారా పరీక్ష కోసం పంపుతాం. వారు ఆమోదం తెలిపిన తర్వాత, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం”

**రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్**

అయితే, ఈ-ప్లేన్ డిజైన్ కోసం 2023లోనే ధ్రువీకరణ పత్రాలను పొందామని, ఈ-ప్లేన్ టాక్సీ ఆపరేటర్లకు అందించే శిక్షణ, విమానాల పైలట్లకు అందించే శిక్షణ మాదిరిగానే ఉంటుందని ప్రొఫెసర్ పేర్కొన్నారు. అయితే, ఈ టాక్సీల మరో ప్రత్యేకత ఏమిటంటే, రన్‌వే లేని ప్రదేశం నుంచి కూడా నేరుగా టేకాఫ్, ల్యాండింగ్ అయ్యేలా ఈ-ప్లేన్ టాక్సీ రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# కల నిజమాయె విక్రమ్ వరమాయె

## విక్రమ్-1 ప్రయోగంలో కీలక పాత్ర పోషించిన ఇంజనీర్ సాయిధీరజ్

ఇటీవల అంతరింక్ష రంగంలో సత్తాచాటిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ 'స్కైరూట్ ఏరోస్పేస్'? గురించి తెలిసిందే. దేశీయ తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ ప్రయోగంలో మఠంపల్లికి చెందిన యువ ఇంజనీర్ సిరిగిరిశెట్టి వెంకట సాయిధీరజ్ భాగస్వామి అయ్యారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్' అంతరిక్ష సంస్థ ఏవియానిక్స్ విభాగంలో హార్డ్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సాయిధీరజ్ తండ్రి వెంకటేశ్వరరావు మట్టపల్లి ఎన్‌సీఎల్ ఫ్యాక్టరీలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ విరమణ చేశారు. తల్లి జయలక్ష్మి ప్రస్తుతం మఠంపల్లి మాంట్‌ఫోర్ట్ హై స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు.

**విక్రమ్-1 విజయవంతం కావడంతో**

శ్రీహరికోట నుంచి ప్రయోగించిన తొలి కక్ష్య రాకెట్ విక్రమ్-1లోని ప్రధాన విభాగం ఎఫెన్సీ జట్టులో సాయిధీరజ్ ప్రముఖ పాత్ర పోషించారు. ఆయన ఎన్‌సీఎల్ హై స్కూల్?లో పదో తరగతి వరకు చదివారు. ఆపై కోదాడ అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఈసీఈ పూర్తి చేశారు. తర్వాత డీఆర్‌డీవోలో కొంతకాలం కాంట్రాక్ట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించారు. అనంతరం స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థలో ఉద్యోగంలో చేరారు. స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ 2018లో ప్రారంభమైందని సాయిధీరజ్ అన్నారు. 2022లో సబ్ ఆర్బిటల్ రాకెట్ ప్రయోగించారన్నారని చెప్పారు. 2026లో విక్రమ్-1 విజయవంతం కావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు.

**శ్రీహరికోటలోనే మకాం**

విక్రమ్-1 రాకెట్ ప్రయోగంలో సాలిడ్ మోటార్ 1, 2, 3వ స్టేజీలో మా ఎఫెన్సీ జట్టు పని చేసిందని సాయిధీరజ్ అన్నారు. ఇందుకోసం శ్రీహరికోట లాంచ్ కాంపెయిన్‌లో నెల రోజుల పాటు ఉన్నామని ఆయన పేర్కొన్నారు. రాకెట్?




నింగిలోకి ఎగిశాక నాజిల్ యాక్చులేషన్‌లో మొదటి మూడు దశలు కీలకం అని వ్యాఖ్యానించారు. దీంతో స్టేజీల వారీగా 50 మంది వరకు ఉన్న మేము ప్రతి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించామని వెల్లడించారు. రోజూ దాని పని తీరును పరీక్షిస్తూ సీనియర్ల సలహాలు తీసుకునేవాళ్లమని చెప్పుకొచ్చారు. డీఆర్‌డీవోలో పని చేసిన తనకు 'స్కైరూట్ ఏరోస్పేస్' ఎన్నో అనుభవాలను నేర్పించిందని పేర్కొన్నారు.

**ప్రయత్నాలు కొనసాగిస్తే**

విద్యార్థి దశలోనే ఇస్రోలో రాకెట్ సైంటిస్ట్ కావాలని కలలు కనేవాడినని సాయిధీరజ్ చెప్పారు. ఆ స్వప్నం ఈ రూపంలో నెరవేరిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఒకసారి ఇస్రోలో జరిగిన ఇంటర్వ్యూలో ఎంపిక కాలేదని అన్నారు. అయినా నిరుత్సాహ పడకుండా తన ప్రయత్నాలను కొనసాగించినట్లు వెల్లడించారు. స్కైరూట్ సంస్థ తనకి అవకాశం ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే తన ఆశయాన్ని నెరవేర్చుకున్నట్లు స్పష్టం చేశారు. అంతరిక్ష రంగంలోని అవకాశాలను అందిపుచ్చుకునే భాగ్యం కలిగిందన్నారు.

# రేషన్‌కార్డ్‌దారులకు తీపికబురు చెప్పిన కేంద్రం మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

రేషన్‌కార్డ్ లబ్ధిదారులకు కేంద్రప్రభుత్వం తీపికబురు చెప్పింది. మరోసారి మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ సన్నాహాలు చేస్తోంది. కేంద్రం ఆదేశాల మేరకు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అక్టోబర్ వరకు కేటాయించిన ఆహార ధాన్యాలు ముందుగా అందజేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రారంభించి 31వ తేదీ వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఇప్పటికే చౌక ధరల దుకాణాలకు బియ్యం సరఫరాకు వ్యూహాలు రచిస్తోంది. ఒకే నెలలో మూడు మాసాల కోటా పంపిణీ చేయాలంటే తాము తీవ్ర ఒత్తిళ్లు, సాంకేతిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని రేషన్ డీలర్లు ఆందోళన చెందుతున్నారు.

**మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ**

ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రం ప్రభుత్వం నిర్ణయించింది. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించిన రేషన్ బియ్యం లబ్ధిదారులకు ఒకేసారి కేంద్రం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా సూపర్ ఎల్‌నినో ద్వారా ఉత్పన్నమైన తీవ్ర వర్షాభావం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, గోదాముల్లో పేరుకుపోయిన నిల్వలు వంటి సవాళ్ల నేపథ్యంలో ఒకేసారి మూడు నెలల కోటా ఇవ్వాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది.

**మూడు విడతల్లో బియ్యాన్ని చేరవేసేలా**

రాష్ట్రంలో ఉన్న 1.06 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు 2.15 లక్షల మెట్రిక్ టన్నులు పైగా బియ్యం పంపిణీ చేయనున్నారు. మండల స్థాయి స్టాక్ పాయింట్లు నుంచి షాపులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా చిన్న దుకాణాలకు ఒకేసారి పెద్ద షాప్‌లకు రెండు



లేదా మూడు విడతల్లో బియ్యాన్ని చేరవేసేలా చూస్తున్నారు. ఆగస్టు 1 నుంచి మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి విడుదల చేస్తుండటంతో తమకు శ్రమ, ఒత్తిడి, కూలీల కొరత అధికమవుతుందని డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పంపిణీ విజయవంతం చేస్తాం**

రేషన్ బియ్యం పొందడానికి ఈ-కేవైసీ అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరిగా మారింది. ఈ అంశం పూర్తయితేనే రేషన్ అందేలా జాతీయ సమాచార వ్యవస్థ తమ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసింది. కేంద్రం గత రెండేళ్లుగా ప్రచారం చేస్తున్నప్పటికీ ఇంకా 39 శాతం ఈ-కేవైసీ చేయించుకోకపోవడంతో గ్రామీణ స్థాయిలో ప్రచారం కల్పించి 100 శాతం పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. పౌరసరఫరాల శాఖకు సహకరించి 3 నెలల బియ్యం పంపిణీ విజయవంతం చేస్తామని రాష్ట్ర రేషన్ దుకాణాల డీలర్‌ల సంఘం ప్రకటించింది.

**ఈ-కేవీసీ చేయించుకోని పక్షంలో**

లబ్ధిదారులు మూడు నెలల కోటా కోసం ఎలక్ట్రానిక్ పాయింట్ యంత్రంలో నిబంధనల ప్రకారం వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. కానీ, ఎవరైనా ఈ-కేవీసీ చేయించుకోని పక్షంలో చేయించుకోకపోయినట్లయితే ఆ రేషన్ కార్డు ఆగిపోవడం లేదా, తొలగించే అవకాశం ఉంటుందని తెలుస్తుంది.

# డ్రగ్స్‌కు అడ్డుకట్ట వేద్దాం, యువతను కాపాడుదాం

## కిమ్స్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్

యువత మాదకద్రవ్యాలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉంటేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఎస్పీ సీతారామ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం హైదరాబాద్?లోని కిమ్స్ హాస్పిటల్స్-ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, మద్యం తదితర వ్యసనాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**చిన్న వయసులోనే మాదకద్రవ్యాలకు బానిస**

సోషల్ మీడియా ప్రభావం, చెడు స్నేహాల కారణంగా కొందరు యువత చిన్న వయసులోనే మాదకద్రవ్యాలు, మద్యానికి బానిసలవుతున్నారని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఎస్పీ సీతారామ్ అన్నారు. వ్యసనాలు ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచి, మంచి విలువలు అలవర్చాలని సూచించారు.

విద్యార్థి దశ నుంచే బాధ్యతాయుతంగా మెలగాలి

ముఖ్య అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయవాది కవిత యాదవ్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని కవిత అన్నారు. విద్యార్థి దశ నుంచే బాధ్యతాయుతంగా మెలగాలని చెప్పారు. చట్టవ్యతిరేక



కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ఉజ్వల భవిష్యత్తుకు చదువు ఒక్కటే మార్గం : కిమ్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. మణిమాల రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును మాదకద్రవ్యాలకు పనంగా పెట్టవద్దన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు చదువు ఒక్కటే మార్గం అన్నారు. చెడు స్నేహాలతో మద్యం, ధూమపానం, మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దన్నారు.

వ్యసనరహిత భారత్? నిర్మాణం

భాగ్యనగరంలో మాదకద్రవ్యాల వ్యసనానికి సంబంధించిన కేసుల గణాంకాలు, వాటిని అదుపు చేసే విధానాల గురించి వివరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యం మాదకద్రవ్యాలు, మద్యం తదితర వ్యసనాల నుంచి ప్రజలను దూరంగా ఉంచి, అవగాహన, చికిత్స, పునరావాసం, సమాజ భాగస్వామ్యంతో వ్యసనరహిత భారతదేశాన్ని నిర్మించడమేనని వివరించారు. ఈ కార్యక్రమంలో కేఈఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్ ప్రిన్సిపల్స్ డా.ఐ.వెంకటేశ్వర్లు, డా.ప్రసూన, ప్రొ.రెడ్డి రాణి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### 'సర్'కు సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

-మొదటిపేజీ తరువాయి

ఎల్లారెడ్డి, హుజూర్‌నగర్, నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల, బోథ్ నియోజకవర్గాల్లో 100% డిజిటలైజేషన్ పూర్తయిందని చెప్పారు.

**పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ వేగం మందగించినట్లు సీఈవో పేర్కొన్నారు. శేరిలింగంపల్లి, రంగారెడ్డి, మేడ్చల్, జీహెచ్‌ఎంసీ పరిధిలోని అర్బన్ ప్రాంతాలతోపాటు నిజామాబాద్, వరంగల్, ఖమ్మం పట్టణ ప్రాంతాల్లో డీఈవోలు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా ప్రక్రియను ముగించాలని స్పష్టంచేశారు. ఎన్యుమరేషన్ ఫారాలను అప్‌లోడ్ చేసేటప్పుడు పేర్లలో తప్పులు దొర్లకుండా బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఓటర్లలో మరణించిన, ఇల్లు మారిన, అందుబాటులో లేనివారి(ఏఎస్డీ) జాబితా సిద్ధంచేసేటప్పుడు అన్ని రాజకీయ పార్టీల బీఎల్‌ఏల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

### తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి (టూన్రా=దీ) బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసింది. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (స్రాఫీ), ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్, జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఈ మేరకు టీఎస్‌ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

**విభాగాల వారీగా ఖాళీల వివరాలు**

తాజా నోటిఫికేషన్ల ప్రకారం, అత్యధికంగా పోలీసు శాఖలోనే పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో 3,697 సివిల్ కానిస్టేబుల్, 1,052 ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు 148 సివిల్ సబ్-ఇన్‌స్పెక్టర్లు (గా×), 14 రిజర్వ్ ఎస్సై (గూ=), 12 రిజర్వ్ ఎస్సై, 3 రిజర్వ్ ఎస్సై, 23 అసిస్టెంట్ ఎస్సై (ఫ్రీదీ), 24 పోలీస్ కానిస్టేబుల్, 20 పోలీస్ కానిస్టేబుల్ డ్రైవర్ 7 పోలీస్ కానిస్టేబుల్ మెకానిక్ (గ్రూ) పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. రెండో నోటిఫికేషన్ కింద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంలో 1,380 కానిస్టేబుల్, 44 ఎస్సై పోస్టులను భర్తీ చేయబోతున్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ ఢ సివిల్ డిఫెన్స్ విభాగంలో 751 ఫైర్ ఫైటర్లు, 39 స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇక జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగంలో 14 డిప్యూటీ జైలర్ (పురుషులు), ఒక డిప్యూటీ జైలర్ (మహిళ), 196 వార్డర్ (పురుషులు), 12 వార్డర్ (మహిళ) ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు.

**అభ్యర్థులకు కీలక సూచనలు**

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని టీఎస్‌ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్లలోని వివరాలను క్షుణ్ణంగా చదివి, అర్హతలను నిర్ధారించుకున్న తర్వాత అధికారిక వెబ్‌సైట్ స్త్రజూతీఎ.ఱఅ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా, అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందే సివిల్ సర్జన్‌తో వైద్య పరీక్షలు చేయించుకుని, తాము నిర్దేశిత శారీరక, వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నామో లేదో నిర్ధారించుకోవాలని ఆయన హితవు పలికారు. దీనివల్ల తదుపరి దశలో నిరాశకు గురికాకుండా ఉండవచ్చని స్పష్టం చేశారు.

### పలు జిల్లాల్లో భారీ వర్షం

-మొదటిపేజీ తరువాయి

విడుదల చేస్తున్నారు.

**ప్రాణహితకు పోటెత్తిన వరద**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వాగులు, వంకలు పొంగుతున్నాయి. మహారాష్ట్ర నుంచి ప్రాణహితకు వరద పోటెత్తుతోంది. కడెం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో పెరుగుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో వట్టివాగు ప్రాజెక్టు 6వేల క్యూసెక్కుల నీరు చేరడంతో మూడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సింగరేణికి శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం ఆలుగామలో మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో గోడ కూలడంతో నిద్రిస్తున్న ఆత్రం మాంతయ్య, ఆయన భార్య లక్ష్మి?మ, కొడుకులు అజయ్, అనిల్‌కు గాయాలయ్యాయి. వీరు చెన్నూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని చామ న్‌పల్లి గూడేనికి చెందిన మర్సుకోల పారుబాయి తన భర్త మధుకు సంబంధించిన వృద్ధాప్య పింఛన్ తీసుకోవడానికి ఎర్వచింతల్‌లోని పంచాయతీ కార్యాలయానికి అతడితో కలిసి వాగు దాటి వెళ్లింది. పింఛన్ తీసుకున్న అనంతరం నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడం కోసమని మధు గ్రామంలోకి వెళ్లాడు. ఈ సమయంలో భారీ వర్షం కురవడంతో అక్కడే ఆగిపోయాడు. భర్త గూడేనికి వెళ్లిపోయాడని భావించిన పారుబాయి ఒంటరిగా వాగు దాటేందుకు ప్రయతి?నంచింది. మధ్యలోకి వ చ్చిన తర్వాత ఒక్కసారిగా వరద ఉధృతి పెరగడంతో నీటిలో కొట్టుకుపోయి గల్లంతైంది. వర్షం తగ్గిన తర్వాత గూడేనికి చేరుకున్న మధు తన భార్య కనిపించకపోవడంతో గ్రామస్తులతో కలిసి బల్లివాగులో గాలింపు చేపట్టారు. కొంతసేపటి తర్వాత పారుబాయి(47) మృతదేహం లభ్యమైంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. నిజామాబాద్ పట్టణంలోని చంద్రశేఖరకాలనీలోగల ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నీరు నిలవడంతో విద్యార్థులు ఇబ్బందిపడ్డారు. శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులలోకి స్వల్పంగా ఇన్‌ఫ్లో వస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనూ భారీ వర్షం కురి సింది. జగిత్యాల జిల్లాలో వాగులువంకలు పొంగిపొర్లాయి. జిల్లాకేంద్రం శివారులోని వెంకటాద్రినగర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. కాలనీవాసులను మున్సిపల్ అధికారులు జేసీబీ సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

### రియల్టర్ల ఆగడాలకు చెక్

-మొదటిపేజీ తరువాయి

రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం.



**మార్ట్‌గేజ్ దేనికి వర్తిస్తుంది?**

240 చదరపు గజాల్లో లేదంటే అంతకు పైబడిన స్థలాల్లో నిర్మించే భవనాలు, మూడు అంతస్తుల కన్నా ఎక్కువగా నిర్మించే అపార్ట్?మెంట్లకు మార్ట్?గేజ్? నిబంధన వర్తిస్తుంది. అయితే నిర్మాణ విస్తీర్ణంలో పది శాతం ప్రాంతాన్ని స్థానిక సంస్థ పేరుపై సబ్? రిజిస్ట్రార్? ఆఫీస్?లో తాకట్టు పెట్టాలి. భవన నిర్మాణం అంతా పూర్తయ్యాక పట్టణ ప్రణాళిక అధికారులు బిల్డింగ్?ను తనిఖీ చేస్తారు. ప్రమాణాల మేరకు అన్ని నిబంధనలు పాటించినట్లు నిర్ధారణకు వస్తేనే ఓసీ జారీ చేస్తారు. ఈ ఓసీ ఆధారంగా స్థానిక సంస్థలు తాకట్టులో ఉన్న స్థలాన్ని విడుదల చేస్తారు. ఈ విధంగా సబ్? రిజిస్ట్రార్? ఆఫీస్?లో తాకట్టు ఆస్తిని సంబంధిత యజమానికి ఇస్తారు. ఈ క్రమంలో ఏవైన ఉల్లంఘనలు ఉంటే తాకట్టు పెట్టిన ఆస్తిని జప్తు చేసేందుకు స్థానిక సంస్థలకు అధికారం ఉంటుంది. ప్రస్తుతం మహానగర పరిధిలో ఆమోదించిన ప్లాన్?కు భిన్నంగా సెట్?బ్యాక్? లేదా అదనపు పోర్షన్?లు నిర్మిస్తున్నారు. ఇలా నిర్మించటం వల్ల డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ లోడ్, తాగునీటి సరఫరాపై ప్రభావం పడుతోంది.

**బాధ్యులుగా కమిషనర్లు**

మార్ట్?గేజ్? రిలీజ్?కు జారీ చేసే ధ్రువీకరణను అప్పుడు పట్టణ ప్రణాళిక అధికారులు చేస్తుండేవారు. కానీ ప్రస్తుతం ఆ బాధ్యతను పట్టణ స్థానిక సంస్థల(యూఎల్‌బీ) కమిషనర్లకు ఇచ్చారు. సర్టిఫికెట్లను ఇకపై ఆన్?లైన్?లో పూర్తి చేసి స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు పంపాల్సి ఉంటుంది. దీనివల్ల మోసాలకు పాల్పడే వారికి చెక్? పడనుంది. ఈ విధానం కోసం రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్‌లో ఓ మాడ్యూల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు.

తెలుగు సంచలనం
ప్రతి అక్షరం – ప్రజల పక్షం
గురువారం
30 జూలై 2026

## ఇచ్చిన మాట గాలికి...!

**అవస్థలు పడుతున్న ప్రజలు**
**– ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్**






ఖానాపూర్, జులై 29(సంచలన న్యూస్): ఇచ్చిన హామీ గాలికి వదిలి, ఇప్పుడు ఊసే ఎత్తే పరిస్థితి లేదని నీరటి రామ్ ప్రసాద్ అన్నారు. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని రొటిగుడా ప్రధాన రహదారి బండొర్రె బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం కావస్తున్నా కూడా బ్రిడ్జి పనులు పూర్తి చేయడం మాట పక్కన పెడితే మళ్లీ చిన్నపాటి వర్షానికే ఈరోజు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రొటిగుడా ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యతో బాధపడుతున్నా కూడా పాలకులకు గ్రామ ప్రజల బాధలు కనబడకపోవడం విడ్డురంగా ఉందన్నారు. చిన్నపాటి వర్షానికి గ్రామ ప్రజలకు బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా ఈ సమస్యకు వెంటనే శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి వెంటనే నిర్మించాలని లేని పక్షంలో గ్రామ ప్రజలతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## పీఏసీఎస్ నూతన పాలకవర్గ సమావేశం

**పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**వలిగొండ, జూలై 29(సంచలనం న్యూస్):** మండల కేంద్రంలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పీఏసీఎస్ చైర్మన్‌గా గరిషె రవి కి మండల ప్రజలు గొప్ప బాధ్యతను అప్పగించారని తెలిపారు. ప్రజలు, రైతులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పదవికి గౌరవం తీసుకొచ్చేలా నూతన పాలకవర్గం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పారదర్శకతతో, జవాబుదారీతనంతో సేవలందించాలని కోరారు. వలిగొండ మండల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో చేపడుతూ, భువనగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేగా వలిగొండ మండల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, విద్య, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా భావించేలా పనిచేస్తామని, కార్యకర్తల బలమే తమ బలమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ గరిషె రవి మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. రైతులకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందిస్తూ సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమానాయక్, వలిగొండ గ్రామ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి, ఉపసర్పంచ్ మల్ల మాధవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని సహదేవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పద్మ అనంతరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సహకార సంఘ సభ్యులు, అధికారులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## వడ్డేపల్లిలో గ్రామసభ
## ఉచితంగా మొక్కల పంపిణీ





**నాంపల్లి, జూలై 29(సంచలనం న్యూస్):** మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో బుధవారం నాడు గ్రామ సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై పలు కీలక అంశాలపై చర్చించారు. ?ప్రధానంగా ఇంకుడు గుంతల నిర్మాణం నీటి నిల్వలను పెంచేందుకు మరియు భూగర్భ జలమట్టాన్ని పెంపొందించేందుకు ప్రతి ఇంట్లో జలసరి (ఇంకుడు) గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ?మొక్కల పంపిణీ గ్రామ నర్సరీలో పెంచిన మొక్కలను ప్రజలకు పంపిణీ చేయడం, గ్రామాన్ని పచ్చదనంతో నింపడంపై చర్చించారు. గ్రామసభ ముగిసిన అనంతరం, గ్రామ నర్సరీ నుంచి సేకరించిన రకరకాల మొక్కలను గ్రామ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దాన్ని కాపాడాలని సర్పంచ్ కోరారు. "గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం, ఇంటింటికీ ఇంకుడు గుంతలు నిర్మించుకుని, నాటిన ప్రతీ మొక్కను సంరక్షిస్తూ మన వడ్డేపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. ?ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ సెక్రెటరీ, స్థానిక నాయకులు, యువకులు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామసభకు హాజరై, మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ మరియు పాలకవర్గం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన






**రామన్నపేట, జూలై 29(సంచలనం న్యూస్):** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ పంటల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వలిగొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ వాతావరణం పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేయాలని రైతులకు అవగహన కల్పించిన మల్లారెడ్డి సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం గణనీయంగా తగ్గిన నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని రైతులు పొదుపుగా వినియోగిస్తూ, నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలనీ సూచించారు. నీటి లభ్యత బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలి, రైతులు సంప్రదాయ పంటలపైనే ఆధారపడకుండా జొన్నలు, పెసలు,మినుములు,కంది ఆముదం వంటి పంటలపై దృష్టి సారించాలన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లాభదాయకమైన పంటలను ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, ఏవో ఖాన్, మార్కెట్ డైరెక్టర్ సత్తయ్య, నాగు అంజయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


## గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

**– నిర్వహించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



**యాదగిరిగుట్ట, జూలై 29(సంచలనం న్యూస్):** యాదగిరిగుట్ట మండల పరిధిలోని వంగపల్లి గ్రామంలో తెలంగాణ గానుగపూర్ గా ప్రసిద్ధి చెందిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దేవస్థానంలో ప్రముఖ సామాజిక వేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దత్త ఉపాసకులు శివ శంకర శాస్త్రి వారికి ఆశీర్వవచనం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ దత్త ఉపాసకులు శ్రీ శివ శంకర శాస్త్రి ఆధ్వర్యంలో దత్తాత్రేయ దేవస్థానంలో నిత్య కైంకర్యాలు జరిపిస్తున్నారని తెలంగాణ గానుగపూర్ ని ప్రతి ఒక్కరూ దర్శించుకోవాలని కోరారు. ప్రత్యేకంగా గురు పౌర్ణమి రోజున దర్శనం చేసుకుంటే ఎంతో శుభమని అన్నారు. ఎంతో పరమ పవిత్రమైన దత్తాత్రేయ దేవస్థానాన్ని నడిపిస్తున్న శ్రీ దత్త పీఠం ట్రస్ట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హెచ్ఎండీఏ సరికొత్త మాస్టర్ ప్లాన్..
# చిరు వ్యాపారుల కోసం వెండర్ జోన్లు




**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో చౌరస్తాలు, రోడ్ల పక్కన ఉన్న చిన్న చిన్న ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపాడేందుకు, వాటి ద్వారా ఆదాయం పొందేందుకు హెచ్ఎండీఏలోని హుమ్టా సరికొత్త ప్రణాళిక రూపొందించింది. అక్రమ ఆక్రమణలను అరికట్టడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఈ స్థలాల్లో వెండర్ జోన్లు ఏర్పాటు చేసి షాపులు నిర్మించాలని నిర్ణయించారు. మొదటి దశలో అమీర్ పేట జంక్షన్, సత్యం థియేటర్ ఎదురుగా ఉన్న స్థలాల్లో ఈ వెండర్ జోన్లను అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ షాపులను నిర్మించి చిరు వ్యాపారులకు అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి శాశ్వత ఆదాయం సమకూరుతుందని అధికారులు భావిస్తున్నారు.హైదరాబాద్ నగరంలో ఆక్రమణల బారిన పడుతున్న చిన్నచిన్న ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంతో పాటు వాటి ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూర్చే దిశగా హెచ్ఎండీఏ పరిధిలోని హుమ్టా కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని ప్రధాన చౌరస్తాలు, రోడ్ల సమీపంలో నిరుపయోగంగా ఉన్న చిన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి, వాటిని ఆధునిక వెండర్ జోన్ల రూపంలో అభివృద్ధి చేయాలని భావిస్తోంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధుల్లోని పలు ప్రాంతాలలో ఈ సరికొత్త ప్రణాళికను అమలు చేయడానికి అధికారులు పకడ్బందీ సన్నాహాలు చేస్తున్నారు.నగరంలో చాలా చోట్ల ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, ఫుట్‌పాత్‌లను కొందరు ఆక్రమించుకుని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండగా.. ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హుమ్టా అధికారులు చక్కని ప్రణాళిక సిద్ధం చేశారు. ఆయా స్థలాల్లో చిన్నచిన్న శాశ్వత షాపులు నిర్మించి వాటిని రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు అద్దెకు కేటాయించనున్నారు. దీనివల్ల ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు ప్రభుత్వ భూములు కబ్జాదారుల నుంచి సురక్షితంగా ఉంటాయి. అంతేకాకుండా చిరు వ్యాపారులకు శాశ్వత ఉపాధి లభించి వారి జీవనోపాధి మెరుగుపడుతుంది. ఈ ప్రత్యేక ప్రాజెక్ట్‌లో భాగంగా మొదటి దశలో నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ముఖ్యంగా అమీర్ పేట జంక్షన్, సత్యం థియేటర్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా వాహనాల పార్కింగ్, చిన్న డబ్బాలు, తోపుడు బండ్ల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో తొలి విడతగా అమీర్ పేట ప్రాంతంలోనే అధికారికంగా వెండర్ జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులతో షాపులను నిర్మించి చిరు వ్యాపారులకు కేటాయించడం ద్వారా ప్రభుత్వానికి క్రమం తప్పకుండా అద్దెల రూపంలో ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొదటి దశ ప్రయోగం విజయవంతమైన తర్వాత నగరంలోని జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ పరిధుల్లో ఉన్న మిగతా ప్రధాన చౌరస్తాలు, రోడ్ల పక్కన ఉన్న ఖాళీ స్థలాలను కూడా ఇదే పద్ధతిలో అభివృద్ధి చేయాలని హుమ్టా ప్రణాళిక రూపొందించింది. స్థానిక ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారుల సహకారంతో ఈ సర్వేను వేగవంతం చేస్తున్నారు. అనధికార ఆక్రమణలను తొలగించి పారదర్శకమైన విధానంలో అర్హులైన చిరు వ్యాపారులకే ఈ షాపులను కేటాయించనున్నారు. దీనిద్వారా ప్రభుత్వ స్థలాలకు శాశ్వత రక్షణ లభించడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అదనపు ఆదాయం సమకూరుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులు

**వరంగల్ :** లంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వివిధ కారణాల వల్ల నిలిచిపోయాయి. జిల్లా, మండల పరిషత్‌లకు సకాలంలో ఎన్నికలు జరగకపోవడం వలన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. నిబంధనల ప్రకారం ఎన్నికైన ప్రజాప్రతినిధుల పాలకవర్గాలు ఉంటేనే ఫైనాన్స్ కమిషన్ నుంచి గ్రామీణ స్థానిక సంస్థలకు నేరుగా నిధులు వస్తాయి.తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వివిధ కారణాల వల్ల నిలిచిపోయాయి. జిల్లా, మండల పరిషత్‌లకు సకాలంలో ఎన్నికలు జరగకపోవడం వలన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. నిబంధనల ప్రకారం ఎన్నికైన ప్రజాప్రతినిధుల పాలకవర్గాలు ఉంటేనే ఫైనాన్స్ కమిషన్ నుంచి గ్రామీణ స్థానిక సంస్థలకు నేరుగా నిధులు వస్తాయి. రాష్ట్రంలోని జిల్లా, మండల పరిషత్‌ల గడువు 2024 జూన్‌తోనే ముగిసింది. దీనివల్ల 2024–25 అలాగే 2025–26 సంవత్సరాలకు సంబంధించి వీటికి రావాల్సిన రూ. 448.65 కోట్ల నిధులు ఆగిపోయాయి. ఎన్నికలు జరగని గ్రామ పంచాయతీలకు కూడా రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన నిధుల్లో మొత్తంగా రూ.1,090.55 కోట్లు విడుదల కాకుండా పోయాయి. ప్రస్తుతం 16వ ఆర్థిక సంఘం ఉనికిలోకి రావడంతో గత ఆర్థిక సంఘం సిఫారసు చేసిన నిధులు క్యారీ ఫార్వర్డ్ కాలేదు. దీంతో జిల్లా, మండల పరిషత్‌లతో పాటు ఎన్నికలు జరగని గ్రామ పంచాయతీలకు నిధులు అందలేదు.రాష్ట్రంలో గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు 2024 ఫిబ్రవరిలోనే ముగియగా 2025 డిసెంబర్ వరకు ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో 2024–25 అలాగే 2025–26 ఆర్థిక సంవత్సరాల్లో పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు అందలేదు. అయితే గతేడాది డిసెంబర్‌లో పంచాయతీ ఎన్నికలు పూర్తి కాగానే పాత బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్రానికి పలుమార్లు లేఖలు రాశారు. అలాగే నేరుగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రితో సమావేశమై పరిస్థితిని వివరించారు. ఆ తర్వాత కొంతవరకు నిధులు విడుదలయ్యాయి. 15వ ఫైనాన్స్ కమిషన్ గడువులోగా సిఫారసుల మేరకు అందాల్సిన నిధులు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 16వ ఫైనాన్స్ కమిషన్ గడువు మొదలైంది. దీంతో పాత కమిషన్ బకాయిలు కొత్త కమిషన్ హయాంలో క్యారీ ఫార్వర్డ్ ఆప్షన్ లేకపోవడంతో నిధులు మురిగిపోయినట్లయింది. నష్టపోయిన నిధులను తిరిగి తెప్పించుకునేందుకు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేక ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఎలాంటి నిబంధనలు అలాగే లీగల్ చిక్కుల్లేనంత వరకు నిధులొస్తాయనే ధీమా అధికార వర్గాల్లో వ్యక్తమవుతున్నది.కేంద్ర ఆర్థిక సంఘం నిబంధనల ప్రకారం రాష్ట్రం నుంచి నిధుల విడుదలకు ప్రతిపాదనలు వచ్చే సమయానికి ఆయా గ్రామీణ స్థానిక సంస్థలకు అప్పటికే విడుదలైన నిధులన్నీ పూర్తిగా వినియోగమై ఉండాలి. గత ఆర్థిక సంవత్సరంలో రిలీజైన నిధులను సక్రమంగా ఖర్చు చేసినట్లు యుటిలైజేషన్ సర్టిఫికెట్లను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు సమర్పించాలి. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఆలస్యంగా ఎన్నికలు జరగడంతో అప్పటివరకు రెడీ అయిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించడంతో పాత బకాయిలు అందాయి. అందిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టి యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించనందున మరికొన్ని పంచాయతీలకు రావాల్సిన నిధులు పూర్తిగా రాలేదు. జిల్లా అలాగే మండల పరిషత్‌లు ఉనికిలోనే లేకపోవడంతో వాటికి రావాల్సిన రూ. 448.65 కోట్లు కూడా విడుదల కావడం పూర్తిగా అనుమానంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించే ప్రతిపాదనలు అలాగే వినియోగ ధృవీకరణ పత్రాల ఆధారంగానే కేంద్రం నుంచి తదుపరి ఆర్థిక సహాయం ఆధారపడి ఉంటుంది.అధికారిక లెక్కల ప్రకారం జిల్లా పరిషత్‌లకు సంబంధించి 2024–25 సంవత్సరంలో రూ. 75.70 కోట్ల కేటాయింపు జరగగా విడుదల సున్నా, బకాయి రూ. 75.70 కోట్లుగా ఉంది.

Publisher & Owner by Reesaanvi Media House, H.No: 6-25, Kothagudem, Ramannapet, Yadadri Bhuvanagiri- 508113, Chief Editor: Bathula Ganesh.
H.No: 6-25, Kothagudem, Ramannapet, Yadadri Bhuvanagiri- 508113, Regd. No: TS-30-0043998, Email: sanchalanamnewsdesk@gmail.com, Cell: 9177108128